నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శుక్రవారం | 30 ఆగస్టు 2024 | పేజీలు 8

శ్రీశైల మల్లన్న స్వర్ణ రథోత్సవంలో
## ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



8 లో

జెడ్పీటీసీ సూచించిన సమస్యలు
## త్వరగా పరిష్కరించాలి
**జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ**



లోపల పేజీలో

జిల్లా ప్రజాపరిషత్ స్థాయి సంఘ సమావేశాల్లో జడ్పీటీసీ సభ్యులు సూచించిన సమస్యలను త్వరగా పరిష్కరించాలని జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధికారులకు సూచించారు. గురువారం జడ్పీ కార్యాలయంలో ఏడు స్థాయి సంఘ సమావేశాలు నిర్వహించారు.

## పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయండి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి దుర్గాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ను టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు గురువారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు. రాజులు, నవాబులు పాలనలో దుర్గం ఎంతో విరాజిల్లిందని, అలాంటి దుర్గాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.



# ఎవరికి వారే.. యమునా తీరే !



- గిరిలో కొరవడిన సమన్వయం
- సీనియర్లకు ప్రాధాన్యత కరువు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :**

ఉదయగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలిచినప్పటికీ నేతల్లో విబేధాలు మాత్రం రోజురోజుకు పెరుగుతున్నాయి. నేతల మధ్య సమన్వయం ఏర్పాటు చేయడంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ విఫలమయ్యారని విమర్శలు వినిపిస్తున్నాయి. గత ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావుని కాదని, కాకర్ల సురేష్ టికెట్ తెచ్చుకుని టీడీపీ నుంచి గెలుపొందారు. దీంతో రెండు గ్రూపులు ఏర్పడ్డాయి. కాకర్ల సురేష్ గతంలో ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేశారు. ఆ సమయంలో బొల్లినేని రామారావు వ్యతిరేక వర్గమంతా కాకర్ల సురేష్ వద్ద చేరింది. కానీ టికెట్ తెచుకున్నాక, గెలుపొందిన అనంతరం అందరిని కలుపుకుని పోవాల్సి ఉండగా, ఆ దిశగా అడుగులు పడలేదు. ఎన్నికల అనంతరం కూడా బొల్లినేని వర్గాని కాకర్ల సురేష్ దూరంగా పెడుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. బొల్లినేని రామారావుకు టిక్కెట్ లేదు.. ఆయన ఇంచార్జి కూడా కాదు.. ఇప్పుడు ఉదయగిరి నియోజకవర్గంలో ఉండేదంతా కాకర్ల వర్గం. ఆయనే ఇంచార్జి అయినప్పటికీ ఒక వర్గాన్ని దూరంగా పెడుతున్నారు. గతంలో బొల్లినేని రామారావుతో అనుకూలంగా ఉన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలందరూ అసంతృప్తితో ఉన్నారు. వాళ్ళు ఫోన్ చేసినా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కనీసం ఫోన్లు కూడా ఎత్తడం లేదు. ఇటీవల జరిగిన పాఠశాల విద్యా కమిటీ ఎన్నికల్లో కొన్ని గ్రామాల్లో టీడీపీ నుంచి ఇద్దరు పోటీ పడడం విశేషం. బొల్లినేని వర్గం ఒకరిని, కాకర్ల వర్గం ఒకరిని పోటీపెట్టి చివరికి కొన్ని గ్రామాల్లో బొల్లినేని వర్గం విత్‌డ్రా చేసుకున్నారు. కాకర్ల వర్గం



కొన్ని గ్రామాల్లో వైసీపీ మద్దతుతో విద్యా కమిటీ ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధపడింది. అలాగే ప్రచారం కూడా నిర్వహించడం విశేషం. బొల్లినేని వర్గం ఫోన్ చేసినా.. ఎమ్మెల్యే స్పందించడం లేదని సీనియర్లు వాపోతున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఎంతమంది వచ్చినా పార్టీ గెలుపు కోసం పని చేసిన సీనియర్లు అయినప్పటికీ తమకు ప్రాధాన్యత లభించడం లేదని వాపోతున్నారు. కొంతమంది సీనియర్ నాయకులైన బొల్లినేని వర్గం కాకర్ల సురేష్‌కు ఎన్నికల్లో చేయలేదని, అందుకని పక్కన పెట్టారని ప్రచారం కూడా జరుగుతుంది. ఎన్ని వర్గాలున్నా అంతిమంగా పార్టీ గెలుపు కోసం పని చేశామని నేతలు చెబుతున్నారు. ఇటీవల కొన్ని గ్రామాల్లో టీడీపీలోని రెండు వర్గాల నేతలు మధ్య వివాదాలు, దాడులు కూడా జరిగాయి. ఏదీ ఏమైనప్పటికీ నియోజకవర్గంలో నేతల మధ్య సమన్వయం కొరవడింది. ఇలాగే కొనసాగితే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశం ఉంది.

కత్తి రవిని హత్య చేసింది
## స్నేహితులే..



- ఆరుగురు నిందితుల అరెస్ట్
- నగర డీఎస్పీ శ్రీనివాసులు రెడ్డి వెల్లడి

2 లో

తెలుగు వ్యవహారిక భాషకు
## గిడుగు సేవలు మరువలేనివి
నివాళులర్పించిన కలెక్టర్ ఆనంద్

వివరాలు 02లో

వైసీపీ నేత ఖలీల్ అహ్మద్‌ను
## పరామర్శించిన మేయర్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** అత్యంత ఆప్తులైన ఖలీల్ అహ్మద్ అనారోగ్యానికి గురై మెడికోవర్ హాస్పిటల్ చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకున్న నగర మేయర్ స్రవంతి గురువారం ఆసుపత్రికి వెళ్లి ఖలీల్ అహ్మద్‌ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య విషయాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు.

నీతి ఆయోగ్ సీఈవోని కలిసిన
## ఎంపీ వేమిరెడ్డి


**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**
నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యంను కలిశారు. ఈ సందర్భంగా గురువారం ఢిల్లీలోని నీతి ఆయోగ్ కార్యాలయానికి వచ్చిన ఎంపీ.. సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యంని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శ్రీవారి ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా వివిధ అంశాలను సుబ్రహ్మణ్యంతో చర్చించారు. పలు అంశాలను సీఈవో దృష్టికి తీసుకువెళ్లారు.



సూర్య 18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
జర్నలిజం వ్యవస్థలో విలువలు పాటిస్తూ... పాఠకుల
అభిమానం పొందుతున్న తెలుగు రాష్ట్రాల అభిమాన పత్రిక
నేటి దిన పత్రిక సూర్య కు 18వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
VIJI లీగల్ సర్వీసెస్ &
విజయ చారిటబుల్ ట్రస్ట్
వేదాయపాలెం, నెల్లూరు.
సెల్: 96665 05100, 9985 345576

# తెలుగు వ్యవహారిక భాషకు గిడుగు సేవలు మరువలేనివి

## నివాళులర్పించిన కలెక్టర్ ఆనంద్ - ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** తెలుగును వాడుక భాషగా తీసుకురావడానికి గిడుగు వెంకట రామమూర్తి ఎంతో కృషి చేశారని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ అన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లో గిడుగు వెంకటరామమూర్తి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలుగుభాషకు గిడుగు వెంకటరామమూర్తి చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన జయంతిని తెలుగుభాషా దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు కలెక్టర్ చెప్పారు. గ్రాంధిక భాషలో వున్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుకభాషలోకి తీసుకుని భాషను అందరికి సులభతరం చేసిన గొప్ప చరిత్రకారుడు, బహు భాషా శాస్త్రవేత్త గిడుగు వెంకటరామమూర్తి అని కొనియాడారు. గిడుగు భాషోద్యమం వలన ఏ కొందరికో పరిమితమైన చదువు వ్యావహారిక భాషలో సాగి, అందరికీ అందుబాటులోకి వచ్చిందన్నారు. తెలుగుభాషకు ఎనలేని సేవ చేసిన గిడుగు రామమ్మూర్తి స్ఫూర్తితో ప్రతిఒక్కరూ తెలుగు భాషాభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. తొలుత గిడుగు చిత్రపటానికి కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్‌వో లవన్న తదితరులు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. సమాచార పౌర సంబంధాల కార్యాలయంలో గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించుకొని తెలుగుభాషా దినోత్సవ వేడుకలను జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి వారి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సదారావు, అధికారులు, సిబ్బంది గిడుగు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కలెక్టరేట్లోని కార్యాలయాలతో పాటు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగుభాషా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె. సదారావు, జిల్లా రవాణా డిప్యూటీ కమిషనర్ చందర్, కలెక్టరేట్ పరిపాలనాధికారి విజయ్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

# కత్తి రవిని హత్య చేసింది స్నేహితులే..

## ఆరుగురు నిందితుల అరెస్ట్ - నగర డీఎస్పీ శ్రీనివాసులు రెడ్డి వెల్లడి



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** విభేదాల కారణంగా పాత నేరస్తుడు కత్తి రవిని స్నేహితులే హత్య చేశారని, కేసులో 6 మంది (పాత ముద్దాయిలు) ని అరెస్ట్ చేసినట్లు నగర డిఎస్పి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. బాలాజీనగర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. జనశక్తి నగర్ ప్రస్తుతం కాళహస్తిలో నివాసం ఉంటున్న గుంజి రవి అలియాస్ కత్తి రవిపై పలు కేసులు ఉన్నాయని, పలుసార్లు జైలుకు వెళ్లి వచ్చాడని తెలిపారు. ముద్దాయిలు కూడాపలు కేసుల్లో ఉన్నారని, వారు కూడా జైలుకు వెళ్లి వచ్చారన్నారు. అయితే కత్తి రవికి, స్నేహితులైన ముద్దాయిలు మధ్య మాట మాట పెరిగి గొడవలకు దారితీసిందన్నారు. నిన్ను చంపేస్తాను అంటూ కత్తి రవి బెదిరించడంతో భయపడిన స్నేహితులందరూ కలిసి పక్కా పథకం ప్రకారం ఈనెల 26వ తేదీ తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో రామలింగాపురం అండర్ బ్రిడ్జి వద్ద గరీబ్ బిర్యానీ షాపు దగ్గరలో కృష్ణ అలియాస్ చింటూ కోసం ఎదురుచూస్తుండగా ముద్దాయిలందరూ కలిసి ఒక్కసారిగా బైకులపై వచ్చి కత్తి రవిపై దాడి చేసి కత్తులతో పొడవడం జరిగిందన్నారు. కత్తి రవి అక్కడికక్కడే కుప్పకూలిపోవడంతో ముద్దాయిలు అక్కడి నుంచి పరారయ్యారని డిఎస్పి తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా నిందితులైన నెల్లూరు చంద్రమౌళి నగర్‌కి చెందిన లక్ష్మీశెట్టి సాయితేజ అలియాస్ కమ్మ సాయి, వెంకట్ రెడ్డి నగర్‌కు చెందిన వాడేపల్లి వెంకటేష్ అలియాస్ వెంకీ డాన్, పాత వేదాయపాలెం రైల్వే గేట్ ప్రాంతానికి చెందిన అరవ భూమి సుజన్ కృష్ణ అలియాస్ చింటూ చంద్రమౌళి నగర్ కు చెందిన కాసారం వంశీకృష్ణ అలియాస్ వంశీ అలియాస్ నిప్పో సాయి, వడ్డీపాలెం ప్రాంతానికి చెందిన తమ్మి రెడ్డి పవన్ కుమార్ అలియాస్ పవన్, ఎదగాలికి చెందిన మల్లీ నారాయణలను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ముద్దాయిలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు రౌడీ షీట్లను ఓపెన్ చేస్తామని తెలిపారు. హత్య కేసును చేదించడంలో ప్రతిభ కనబరిచిన బాలాజీ నగర్ సిఐ సాంబశివరావు, ఎస్సై విజయ్ శ్రీనివాస్, సిబ్బంది జయరామయ్య, సుధాకర్ రావు, శివకుమార్, వెంకట్రావు, రమేష్, తిరుపతి, పార్థసారథి, సాయి కిషోర్లను జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ అభినందించారని డిఎస్పి చెప్పారు. విలేకరుల సమావేశంలో సీఐ సాంబశివరావు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ నెల సామాజిక పెన్షన్లు ఆగస్టు 31నే పంపిణీ

## జిల్లాలో 3,10,700 పెన్షనర్లకు రూ.131,45,75,500 నగదు పంపిణీ : కలెక్టర్. ఆనంద్



**అనంతపురం కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** సెప్టెంబర్ 1న ఆదివారం సెలవు కావడంతో ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ ఒ.ఆనంద్ తెలిపారు. ప్రతి నెలా 1వ తేదీన 'పేదల సేవలో' కార్యక్రమం కింద పంపిణీ చేసే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఈనెల 31వ తేదీనే (శనివారం) పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. సెప్టెంబర్ 1వ తేదీన ఆదివారం కావడం, ఆ రోజు ఉద్యోగులకు సెలవురోజు కావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. గ్రామాల్లో లేకపోవడం వల్ల సామాజిక పెన్షన్లు ఆగస్టు 31వ తేదీన అందకపోతే సెప్టెంబర్ 2వ తేదీన (సోమవారం) అందరికీ అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. జిల్లాలో 3,10,700 మందికి 131కోట్ల 41 లక్షల 75 వేల 500 రూపాయలు పెన్షన్ అందజేయనున్నామని కలెక్టర్ తెలిపారు. 99 శాతం మందికి శనివారమే అందజేయడం జరుగుతుందన్నారు.

అధికారులు ఉదయం 6 గంటలకే పెన్షనర్ల ఇళ్ళ వద్దకే వెళ్లి పెన్షన్లు ఇస్తారని, అందువల్ల పెన్షనర్లు తమ ఇళ్ళ వద్ద అందుబాటులో ఉండాలన్నారు. శనివారం తీసుకోకుండా ఎవరైనా మిగిలిపోతే వారికి 2వ తేదీ సోమవారం అందజేస్తారని కలెక్టర్ తెలిపారు. పెన్షన్ల పంపిణీకి సంబంధించిన అధికారులందరికీ ఆదేశాలు ఇచ్చామని తెలిపారు.

## నగర మేయర్ భర్తకు మరో ఎదురుదెబ్బ

- ముందస్తు బెయిల్‌ను తిరస్కరించిన సుప్రీంకోర్టు
- హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు బెయిల్ కోసం అనేక రకాల ప్రయత్నాలు
- వరుస ఎదురు దెబ్బలతో బెంబేలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ల సంతకాల సంబంధించి ఫోర్జరీ కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్న నగర మేయర్ పొట్లూరి స్రవంతి భర్త జయవర్ధన్‌కు సుప్రీంకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. నగర కమిషనర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇప్పటికే జిల్లా పోలీస్ అధికారులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై ముందస్తు బెయిల్ కోసం ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించగా, దీనిపై సుప్రీంకోర్టు కాసేపటి క్రితం ముందస్తు బెయిల్ ఇవ్వడం సాధ్యం కాదని ఆ పిటిషన్ కొట్టివేసింది. ముందస్తు బెయిల్ కోసం హైకోర్టు సుప్రీంకోర్టు వరకు జయవర్ధన్ భారీగానే ఖర్చు చేశారు. అయినా ఫలితం దక్కలేదు. గతంలో హైకోర్టు జయవర్ధన్‌కు ముందస్తు బెయిల్ నిరాకరించి పిటీషన్ కొట్టి వేసింది. ఇప్పుడు సుప్రీం సుప్రీంకోర్టు కూడా కొట్టివేయడంతో జయవర్ధన్‌ను అరెస్టు చేసేందుకు పోలీస్ అధికారులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు జయవర్ధన్ నెల్లూరు జిల్లాలో లేకపోవడం చెన్నై, బెంగళూరుతో పాటు నగరాలకు మకాం మారుస్తున్నారు. సుప్రీంకోర్టులో ఎదురు దెబ్బ తగలడంతో ఈ కేసులో ప్రధానంగా విమర్శలు ఎదుర్కొంటున్న కార్పొరేటర్లు కూడా భయాందోళనలో ఉన్నారు. మొత్తం 80 ఫైళ్ళ వరకు ఫోర్జరీ సంతకాలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. వీటి వెనుక కార్పొరేటర్ల హస్తం కూడా ఉన్నట్లు ప్రచారం. సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించడంతో ఈ కేసు దర్యాప్తును పోలీస్ అధికారులు మరింత వేగవంతం చేయనున్నారు.

### నెల్లూరు మెడికల్ కాలేజీలో

## పీజీ సీట్లు కేటాయించండి

### నేషనల్ మెడికల్ కమిషన్ చైర్మన్ గంగాధర్‌కు ఎంపీ విన్నపం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాకు ప్రతిష్టాత్మకమైన నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ విభాగాల్లో పోస్టు గ్రాడ్యుయేషన్‌కు సంబంధించి కొత్తగా సీట్లు కేటాయించాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నేషనల్ మెడికల్ కమిషన్ చైర్మన్ బి.ఎన్ గంగాధర్‌కి విన్నవించారు. ఈ మేరకు ఢిల్లీ వెళ్లిన ఎంపీ కమిషన్ కార్యాలయంలో గంగాధర్‌ని కలిసి ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ నెల్లూరు బ్రాంచ్ తరఫున వినతి పత్రాన్ని అందించారు. 2024-25 సంవత్సరానికి నెల్లూరు మెడికల్ కాలేజీలో ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీకి సంబంధించి పీజీ సీట్లు కేటాయించాలని పేర్కొన్నారు. ఈ విభాగంలో కొత్తగా సీట్లు కేటాయించడం ద్వారా యువ డాక్టర్లకు సీట్లు అందుబాటులోకి వచ్చి పేదలకు మంచి వైద్యం అందుతుందన్నారు. జిల్లా వైద్యశాల అభివృద్ధికి కూడా ఉపయోగపడుతుందని వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన గంగాధర్.. సీట్ల కేటాయింపుపై తప్పకుండా కృషి చేస్తామన్నారు.

### ఖలీల్ అహ్మద్‌ను

## పరామర్శించిన మాజీ మంత్రి అనిల్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నగర డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్‌ను గురువారం మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ పరామర్శించారు. ఖలీల్ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను ఆరా తీశారు.

# నేడు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రారంభం

- వర్చువల్ విధానంలో ప్రారంభించనున్న మోడీ, చంద్రబాబు
- నెరవేరనున్న మత్స్యకారుల కల
- వెల్లడించిన కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం జువ్వలదిన్నెలో నిర్మించిన ఫిషింగ్ హార్బర్ గురువారం ప్రారంభం కానుందని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. వర్చ్యువల్ విధానంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హార్బర్‌ను ప్రారంభిస్తున్నారని తెలిపారు. కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా హార్బర్ ప్రారంభం కావడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేరుగా ప్రారంభిచాల్సి ఉందని కానీ, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా హార్బర్ నిర్మించడంతో ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుని బుధవారం కలిసి హార్బర్‌కు రావలసినదిగా ఆహ్వానించడం జరిగిందని, త్వరలో హార్బర్‌కి వచ్చి పరిశీలిస్తామని చంద్రబాబు చెప్పడం జరిగిందని తెలిపారు. శాస్త్రీయ సాంకేతికతో హార్బర్ నిర్మాణం జరిగిందని తెలిపారు. ఎన్నో ఏళ్ల మత్స్యకారుల కల నెరవేరనుందని, హార్బర్ వల్ల మత్సకారుల జీవితాల్లో వెలుగులు వస్తాయని తెలిపారు. 2018లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్న సమయంలో శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. కావలి అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తానని తెలిపారు.

## పాత గూటికి పాత కాపు.. (బీద)



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వైసీపీ ప్రభుత్వంలో చక్రం తిప్పిన విజయ్‌సాయిరెడ్డితో పాటు చక్రం తిప్పిన బీద మస్తాన్ రావు తిరిగి పాత గూటికి చేరుకున్నారు. టీడీపీలో రాజకీయ అరంగేట్రం చేసిన బీద మస్తాన్‌రావు రాజ్యసభ సభ్యుడిగా 2022లో ఎంపికైనప్పటికీ ఇటీవల వైసిపి అధికారం పోగొట్టుకోవడంతో బీద మస్తాన్ రావు తిరిగి సొంతగూటికి చేరుతున్నట్ల సమాచారం. 2009లో కావలి నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై 2014లో పూర్తిచేసి ఓడిపోయిన తెలుగుదేశం ప్రభుత్వం బీద మస్తాన్ రావుకి పార్టీలో మంచి స్థానాన్ని కల్పించింది. తిరిగి వైసీపీ అధికారంలోకి రావడంతో విజయసాయిరెడ్డితో ఉన్న సాన్నిహిత్యంతో ఆయన టీడీపీని వదిలి వైసీపీలోకి వెళ్లారు. గురువారం తన పదవికి రాజీనామా చేసిన అనంతరం బీద మీడియాతో మాట్లాడారు. వ్యక్తిగత కారణాలవల్ల పార్టీకి పదవికి రాజీనామా చేసినట్లు తెలపడమే గాక భవిష్యత్తు ప్రణాళిక పై ఎలాంటి నిర్ణయం ఇంకా తీసుకోలేదన్నారు. తన అభిమానులతో కలిసి చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకుంటా నని తెలిపారు. వైసిపి అధినేతకు పార్టీ కార్యకర్తలకు ఇప్పటివరకు సహకరించిన మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు అయితే ఇప్పటికే వైసీపీ పార్టీ నుంచి అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో వైసిపి పరాజయం చవిచూడడంతో పార్టీ నేతలు కార్యకర్తలు తలోదిక్కుకు వెళ్తున్నారు చాలామంది రాజీనామాలు చేసి టిడిపి వైపు మొగ్గుచూపుతున్నారు. తిరిగి బీదా మస్తాన్ రావు టిడిపిలోకి చేరి పార్టీ అధిష్టానం వద్ద తన పాత హవ నడుపుకుంటారో లేదోనని చర్చిని అంశంగా ఉంది. ఇప్పటికే బీద మస్తాన్రావు తమ్ముడు బీద రవిచంద్ర టిడిపిలో జాతీయస్థాయిలో ప్రధాన భూమిక నడుపుతూ తనదైన శైలిలో అధిష్టానంలో మంచి ముద్ర వేసుకొని జిల్లాలో మంచి పట్టు ఉన్న లీడర్‌గా పేరు తెచ్చుకున్నాడు.

## జడ్పీటీసీలు సూచించిన సమస్యలను త్వరగా పరిష్కరించండి : జెడ్పీ ఛైర్ పర్సన్



నెల్లూరు, ఆగస్టు 29 : జిల్లా ప్రజాపరిషత్ స్థాయి సంఘ సమావేశాల్లో జడ్పీటీసీ సభ్యులు సూచించిన సమస్యలను త్వరగా పరిష్కరించాలని జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధికారులకు సూచించారు. గురువారం ఉదయం జడ్పీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ ఏడు స్థాయిసంఘ సమావేశాలు నిర్వహించారు. మొదటి, ఏడు స్థాయి సంఘంలో ఆర్‌అండ్‌బి, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్, డ్వామా శాఖలు, 2, 3వ స్థాయి సంఘంలో జిల్లా గృహనిర్మాణ శాఖ, విద్యుత్‌శాఖ, జిల్లా పశుసంవర్ధకశాఖ, జిల్లా మత్స్యశాఖ, జిల్లా ఉద్యానవనశాఖలు, 4వ స్థాయి సంఘంలో విద్య, వైద్యారోగ్యశాఖలు, 5వస్థాయి సంఘంలో ఐసిడిఎస్, 6వ స్థాయి సంఘంలో ఐటిడిఎ, సాంఘిక సంక్షేమశాఖలకు సంబంధించిన అంశాలపై సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ గ్రామాల్లో రోడ్లు, కల్వర్టులు, ఉపాధిహామీ పనులు, మంచినీటి సరఫరా, జిల్లా గృహనిర్మాణశాఖలకు సంబంధించి సభ్యులు కోరిన పనులను త్వరగా చేపట్టాలని ఆయాశాఖల అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ గ్రామాల్లో రోడ్లు అధ్వాన్నంగా వున్నాయని, ఉపాధిహామీ పనుల్లో అవకతవకలు జరుగుతున్నాయని, హౌసింగ్ బిల్లులు కూడా సక్రమంగా చెల్లింపులు చేయడం లేదని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. హౌసింగ్ అధికారులు మాట్లాడుతూ 2025 మార్చి నాటికి పిఎంఎవై 1.0 పూర్తి అవుతుందని, మార్చి నుంచి పిఎంఎవై 2.0 స్కీం ప్రారంభమవుతుందన్నారు. ఈలోగా పాత ఇళ్లను పూర్తి చేసేందుకు 100రోజుల ప్రణాళికను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఒక మేళా నిర్వహించి లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఇళ్ల నిర్మాణాలను వేగంగా నిర్మించుకునేందుకు బిల్లులు కూడా మంజూరు చేయనున్నట్లు చెప్పారు. బేస్మెంట్ పూర్తి అయిన ఇళ్లకు లక్ష రూపాయలు మంజూరు చేస్తామని, ఈ విషయాన్ని లబ్దిదారులకు అవగాహన కల్పించి ఇళ్లు పూర్తి చేసుకునేలా కృషి చేయనున్నట్లు సభ్యులకు వివరించారు. డ్వామా పీడీ శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఉపాధిహామీ పనులు ఎక్కువగా చేపట్టేందుకు చర్యలు చేపట్టామని, గ్రామాల్లో గుర్తించిన పనులను చేపడుతున్నట్లు చెప్పారు. పండ్ల తోటల పెంపకానికి కూడా ఉపాధిహామీ పనులు చేస్తున్నట్లు చెప్పారు. ఆయాశాఖల అధికారులు తమశాఖల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను సభ్యులకు వివరించారు. జడ్పీ సిఇవో కన్నమనాయుడు మాట్లాడుతూ మండల సమావేశాలకు మండల, డివిజన్ స్థాయి అధికారులకు తప్పకుండా హాజరుకావాలని, లేకపోతే క్రమశిక్షణా చర్యలు తీసుకునేలా ఆయాశాఖల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. స్థాయి సంఘ సమావేశాల్లో చర్చించిన అన్ని అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.

**సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీకి సత్కారం :** సూళ్లూరుపేట ఎమ్మెల్యేగా ఎన్నికై తొలిసారిగా ఉమ్మడి నెల్లూరుజిల్లా స్థాయి సంఘ సమావేశాలకు విచ్చేసిన నెలవల విజయశ్రీని జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, సభ్యులు, అధికారులు ఘనంగా సత్కరించారు. ఈ సమావేశాల్లో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జడ్పీ సిఇవో కన్నమనాయుడు, డిప్యూటీ సిఇవో చిరంజీవి, డ్వామా పీడీ శ్రీనివాసులు, విద్యుత్‌శాఖ ఎస్ఈ విజయన్, హౌసింగ్ ఈఈలు మాధవరావు, మోహన్‌రావు, మత్స్యశాఖ జెడి నాగేశ్వరావు, పశుసంవర్ధకశాఖ జెడి కోటేశ్వరావు, ఆర్‌అండ్‌బి డిప్యూటీ ఎస్ఇ సురేష్, జిల్లా ఉద్యనవనశాఖ అధికారి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న రోడ్డు ప్రాంత పరిశీలన

- సూర్య కథనానికి స్పందన



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** సోమశిల ప్రాజెక్టు సమీపానగల పరమానందయ్య ఆశ్రమం వద్ద నీటి లీకేజీ తో దెబ్బతిన్న ప్రాంతాన్ని ఆర్ అండ్ బి అధికారులు గురువారం పరిశీలించారు. బుధవారం" లీకేజీ శాపమై.. రహదారి ఛిద్రమై "అన్న సూర్య కథనానికి స్పందించిన అధికారులు పరిస్థితిని సమీక్షించారు. ఆ శాఖ ఎస్.ఈ గంగాధర్‌తోపాటు ప్రాజెక్టు ఈ ఈ దశరథ రామిరెడ్డి కోతకు గురైన రహదారి, దెబ్బతిన్న కల్వర్టు తీరుతెన్నులను పరిశీలించారు. మరమత్తు పనులకు తగిన ప్రతిపాదనలను జరిపి వీలైనంత త్వరగా పునర్నిర్మాణం చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో డిఈ మదన్ కుమార్, ప్రాజెక్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కువైట్‌లో మర్రిపాడు వాసి మృతి

- స్వగ్రామానికి చేరుకున్న మృతదేహం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** పొట్టకూటి కోసం వెళ్లి ఓ భారతీయుడు పరలోకాలకు వెళ్లిపోయాడు. కుటుంబ పోషణ కోసం కొన్ని సంవత్సరాలుగా కువైట్‌లో పని చేస్తూ గుండెపోటుతో మృతి చెందాడు. మృతి చెందిన ఆ భారతీయుడు స్వగ్రామం ఆంధ్రప్రదేశ్లోని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా మర్రిపాడు. కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి. మర్రిపాడు గ్రామంలోని బాలుపల్లి వీధికి చెందిన సయ్యద్ ఇబ్రహీం కువైట్ లో గుండెపోటుతో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో ఆ మృతదేహం గురువారం స్వగ్రామానికి చేరడంతో ఆ కుటుంబ సభ్యుల ఆర్తనాధాలకు అంతులేకుండా పోయింది. దేశం కానీ దేశం వెళ్లి మృత్యువాత పడి స్వగ్రామానికి చేరడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## నేడు సాగరంలో మండల సర్వసభ్య సమావేశం



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగనంలోని మండల పరిషత్ కార్యాలయంలో నేడు 11 గంటలకు సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో ఏ.మధుసూదన్ రావు తెలిపారు. ఎంపీపీ అధ్యక్షతన జరిగే సమావేశంలో మండలంలోని వివిధ సమస్యలు, జరిగి ఉన్న అభివృద్ధి పనుల పురోగతి, భవిష్యత్తులో చేపట్టే పనులపై సమగ్ర చర్చ ఉంటుందని ఆయన తెలిపారు. ఇప్పటివరకు జరిగివున్న ఆయా పనుల పురోగతి నివేదికలను అధికారులు సమావేశానికి తీసుకురావాలని తెలిపారు. సర్పంచులు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు తప్పక హాజరుకావాలని కోరారు.

## ఓరియంటేషన్ సమావేశానికి హాజరుకండి

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన అనంతసాగరంలో నేడు జరిగే ఓరియంటేషన్ సమన్వయ సమావేశానికి ఆయా పాఠశాలల విద్యా కమిటీ చైర్మన్‌లు, సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్లు హాజరుకావాలని ఎంఈఓలు ఎం.వి జానకిరామ్, కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డిలు తెలిపారు. పాఠశాలల్లో నూతనంగా నిర్మించిన టాయిలెట్ నిర్మాణాలు, వాటి పరిస్థితులపై సమావేశంలో చర్చించనున్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సమావేశానికి వారు హాజరయ్యేలా చూడాలని తెలిపారు.

# మర్రిపాడులో రామ్మూర్తి పంతులు జయంతి వేడుకలు





**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడు శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో గురువారం విద్యాలయం నందు ప్రత్యేక అధికారిని ఎస్ లక్ష్మీదేవి అధ్యక్షతన తెలుగు భాషా దినోత్సవం, క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు వ్యవహారిక భాష ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు, భారత హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ గార్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వాడుక భాష వ్యాప్తికి రామ్మూర్తి పంతులు గారు చేసిన పోరాటం, కృషి సేవలను ధ్యాన్చంద్ గారి జీవిత విశేషాలను హాకీ క్రీడలో ఆయన ప్రదర్శించిన ప్రతిభాపాటవాలను కొనియాడారు. తెలుగు భాష గొప్పదనం గురించి విద్యాలయ విద్యార్థినులు, పాడిన వేమన సుమతి మొదలగు శతక పద్యాలు, ఉపన్యాసాలు, పదవ తరగతి విద్యార్థిని ఎస్ సుమశ్రీ ప్రదర్శించిన తెలుగు తల్లి వేషధారణ, తెలుగు గొప్పతనాన్ని తెలియజేసే సినీ గీతాల నృత్య ప్రదర్శన, తెలుగు పద ఆకృతిలో విద్యార్థినులు కూర్చొని తెలుగు భాషపై తమ అభిమానాన్ని చాటుకున్న విధానం అభినందనీయమని ఇంచార్జ్ గ్రంథాలయాధికారి నారాయణరావు అభినందించారు.

విద్యార్థులను ఆయా అంశాలలో తీర్చిదిద్దిన విద్యాలయ ఉపాధ్యాయినీ బృందానికి ధన్యవాదాలు తెలిపారు.

# పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా జన్మదిన వేడుకలు నిర్వహిద్దాం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర అనే కాన్సెప్ట్‌తో విజయవంతంగా సెప్టెంబర్ 2న డిప్యూటీ సిఎం జనసేన అధ్యక్షులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఆగష్టు 30 నుంచి 4 రోజులు గునుకుల కిషోర్ జనసేన నేత జనసేన పార్టీ నెల్లూరు జిల్లా కార్యాలయం గోమతి నగర్ నందు జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ సూచనలతో జనసేన కోర్ కమిటీ సిటీ రూరల్ డివిజన్, ముఖ్య నాయకులు జనసేనాని డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ వేడుకల విషయమై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జనసేన పార్టీ సిటీ రూరల్ జన సైనికులు కలిసి పర్వ పర్యావరణ పరిరక్షణ గురించి వివరిస్తూ కార్యక్రమాలు ఒక పండుగ వాతావరణంతో పవన్ కళ్యాణ్ జన్మదిన ప్రోగ్రాంలో నిర్వహించబోతున్నామన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా జిల్లా కార్యాలయం తరపున జరగబోవు కార్యక్రమాల వివరాలు 30 ఆగస్టు 2024 మధ్యాహ్నం గంటలకు బారాషాహీద్ దర్గా పరివాహక ప్రదేశాలలో పారిశుధ్య నిర్వహణ 31 ఆగస్టు 2024 గాంధీ బొమ్మ సెంటర్ వద్ద దేశీయ వృక్ష జాతుల 1000 మొక్కల పంపిణీ నాటుట సంరక్షణ పర్యవేక్షణ కార్యక్రమం సెప్టెంబర్ 1 2024 జనసేన పార్టీ జిల్లా కార్యాలయం గోమతి నగర్ నందు బ్లడ్ డొనేషన్ కార్యక్రమం సెప్టెంబర్ 2, 2024 ఉదయం 10 గంటలకు జనసేన పార్టీ జిల్లా కార్యాలయం వద్ద ఆర్గాన్ డొనేషన్ మధ్యాహ్నం 12గంటలకి మార్కెట్ సెంటర్, మద్రాసు బస్టాండ్ వద్ద అన్నదానం సాయంత్రం నర్తకి సెంటర్ వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు విడివిడిగా కాకుండా జిల్లా కార్యాలయం కేంద్రంగా కాకుండా అందరూ ఒకటిగా ఈ కార్యక్రమాలు విజయవంతం చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గునుకుల కిషోర్, జమీర్, చంద్రశేఖర్ రెడ్డి, మురళీకృష్ణ, శ్రీరామ్, శ్రీపతి రాము, కృష్ణారెడ్డి, ఈగి సురేష్, చదలవాడ రాజేష్, రుషి, మురళి రెడ్డి, పవన్, సుధా మాధవ్, హేమచంద్ర యాదవ్, వర, శరవణ, పేనేటి శ్రీకాంత్, శనత్, షఫీ, కన్నా, సూరి సురేష్, శ్రీకాంత్, అజీజ్, సీనయ్య, మహేష్ శర్మ, నందిని, ప్రసన్న, గజరాజు శాంతి కల తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

- పోలిరెడ్డిపల్లిలో స్కాట్స్ అండ్ గైడ్స్ ప్రారంభం
- అలరించిన విద్యార్థుల నృత్యాలు




**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలం పోలిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం స్కాట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమం ప్రారంభత్సవం సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ ధనలక్ష్మి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులుగా ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయిని కలవాణి హాజరయ్యారు. ఈ కార్యక్రమ నిర్వహణ కర్తగా సిహెచ్‌వి ఉమామహేశ్వరరావు ఆంగ్ల ఉపాధ్యాయులు వ్యవహరించారు. భాషా దినోత్సవం తెలుగు ఉపాధ్యాయులు నరసింహులు అలానే క్రీడా దినోత్సవం పీఈటి ఏ.బాబు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచి నరసింహ అలానే గ్రామ పెద్దలు ఓబుల్ రెడ్డి హాజరయ్యారు. పాఠశాలలో విద్యార్థుల క్రమశిక్షణకు అవసరమైన ముఖ్య కార్యక్రమం స్కౌట్స్ను, గైడ్స్‌ను తీసుకురావడం చాలా ఆనందకరంగా ఉందని ఈ విషయ ప్రారంభానికి ప్రత్యేకంగా కృషిచేసిన ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు ప్రశంసించారు. పాఠశాలకు తమ వంతు తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. గౌరవ ఎంఈఓ మాట్లాడుతూ.. ఒక అద్భుతమైన కార్యక్రమాన్ని అందుబాటులోకి తెచ్చిన ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు అలానే తెలుగు ఉపాధ్యాయుల నరసింహులు పిఈటి బాబు ప్రత్యేకించి కొనియాడారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులను ఎంతగానో మెచ్చుకున్నారు మునుముందు ఈ పాఠశాలని ఇంకా అభివృద్ధి పథంలో నడపాలని సిబ్బంది పాఠశాల సిబ్బందిని కోరారు. గైడ్స్ ఉపాధ్యాయుని కళావాణి స్కౌట్స్ అండ్ గైడ్స్ గురించి పరిపూర్ణంగా వివరించారు. విద్యార్థులచే స్కౌట్స్ ప్రమాణాన్ని చేయించారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు రాబోయే కాలంలో రాష్ట్రపతి ద్వారా అవార్డు పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు కే.హరికృష్ణ కార్యక్రమ నిర్వహణకు కృషి చేసిన ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, పాఠశాల సిబ్బందిని ఎంతగానో ప్రశంసించారు. రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి సహాయ సహకారాలు అందించి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్, సుజాత, మస్తాన్ ఖాన్, జయరామయ్య, రషీద్, ఖాదర్ ఉన్నేసా పాల్గొన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## పద్యాల పోటీలు విజేతలకు బహుమతులు ప్రధానం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పద్యాల పోటీల్లో గెలుపొంది విజేతలగా నిలిచిన విద్యార్థిని, విద్యార్థులకు గురువారం బహుమతులు ప్రధానం జరిగింది. మాతృభాషా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాల బలిజ పాళెం నందు పద్యాల పోటీ నిర్వహించారు. ఈ బహుమతులను మండల విద్యాశాఖ అధికారులు మధుసూదన్, హేమ సుందర్ సంయుక్తంగా అందజేశారు. కార్యక్రమంలో ముత్తుకూరు మండల కేంద్రం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ దేవిక, ప్రధానోపాధ్యాయులు లలిత, ఉపాధ్యాయులు కృష్ణ కుమార్, రైసా పర్వీన్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ భాషలందు తెలుగు లెస్స

- అమరావతి పాఠశాలలో తెలుగు భాష, క్రీడా దినోత్సవ సంబరాలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని అమరావతి పాఠశాలలో జాతీయ తెలుగు భాష, క్రీడా దినోత్సవాలు ఘనంగా జరిగాయి. బహు భాషా కోవిధుడు, చరిత్రకారుడు, వ్యవహారిక భాష పితామహుడు అయిన గిడుగు వెంకట రామమూర్తికి, క్రీడా కారుడు ధ్యాన్‌చంద్‌కి కరెస్పాండెంట్ కె.సురేష్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించి, తెలుగు భాషని దేశానికి పరిచయం చేసిన మహా పండితుడు తెలుగు చిచ్చరపిడుగు గిడుగు రామ్మూర్తి అని కొనియాడారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన తెలుగు కావ్యాలు, సంధులు, పద్యాల నమూనాలు అందరినీ ఆకట్టుకొన్నాయి. తెలుగు భాష ప్రాముఖ్యత అనే అంశం మీద క్విజ్, వ్యాస రచన, క్రీడా పోటీలను నిర్వహించి, ప్రతిభ కనపరినచిన విధ్యార్ధులకి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పరాయి దేశీయులచే ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ నీకోలో కొంటి కూడా తెలుగు ఎంతో ప్రాచూర్యం పొందిందని, అంతటి తెలుగు గడ్డపై మనం పుట్టడం పూర్వజన్మ సుకృతం అని కొనియాడారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## ఆదర్శ పాఠశాల విద్యార్థులకు పలు పోటీలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని నందవరం మోడల్ స్కూల్ తెలుగు భాషాభివృద్ధికి విశేషకృషి చేసిన గిడుగు రామమూర్తి పంతులు జయంతిని తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గురువారం ఘనంగా నిర్వహించి విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు పి. లక్ష్మీనారాయణ అధ్యక్షతన, తెలుగు సబ్జెక్ట్ టీచర్స్ మామిళ్ళపల్లి మంజుల, పార్వతమ్మ, జనార్ధన్, ఉపాధ్యాయ బృందం అందరు కలసి తెలుగు భాష గొప్పతనాన్ని తీయజేసే, కంఠస్త పద్యాల పోటీలు, పాటల పోటీలు, ఉపన్యాసాల పోటీలు, డ్యాన్స్ పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహించి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

# పదవీ విరమణ తర్వాత సంతోషంగా గడపాలి

▶ ఎంఈఓ మధుసూదన్




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** విద్యా శాఖలో పని చేస్తున్న ఉపాధ్యాయులు పదవి విరమణ పొందిన అనంతరం మిగిలిన జీవితాన్ని సంతోషంగా గడపాలని ఎంఈఓ మధుసూదన్ అన్నారు. గురువారం మండలంలోని సుబ్బారెడ్డి పాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో పదవీ విరమణ అభినందన సన్మాన సభ కార్యక్రమం జరిగింది. ఈ స్కూల్లో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ షేక్ ముక్తి యార్ అహ్మద్ పదవి విరమణ పొందారు. ఈ నేపథ్యంలో సహాయకులు షేక్‌కు జరిగిన సన్మానం కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారులు హాజరయ్యారు. అదనపు ఎంఈఓ హేమ సుందర్ రావు, ఏపీటీఎఫ్ నాయకులు సిహెచ్ వి కృష్ణారెడ్డి, జంగిట జనార్ధన్, స్కూల్ ఉపాధ్యాయులు రమణమ్మ, సుబ్బ రత్నమ్మ, యేసయ్య, సాయి కుమార్, మండలంలోని అన్ని స్కూళ్ల ఉపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ షేక్ కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విచ్చేసిన ప్రతి ఒక్కరు పదవి విరమణ పొందిన అహ్మద్‌ను ఘనంగా సన్మానించారు. పూల మాలలువేసి, సాలువాలు కప్పి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని గురించి ఒక్కొక్కరు మాట్లాడారు. ఉద్యోగ బాధ్యతలో స్కూల్ అసిస్టెంట్ షేక్ చక్కగా రాణించాలని ప్రశంసించారు. విద్యార్థులతో చక్కగా మెలుగుతూ విద్యా బోధనకు దోహద పడినట్లు పేర్కొన్నారు. ఎంఈఓ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి సిబ్బంది గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రభుత్వ సేవకులుగా పనిచేస్తూ స్కూల్ అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. షేక్ పనితీరును తాము అభినందిస్తున్నామని విద్యా శాఖ తెలిపింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు భాషాదినోత్సవం





**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట తహసిల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో తెలుగు భాష దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీ రామకృష్ణ ఆధ్వర్యంలో గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా ఆయనచిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే ఎంపీడీవో కార్యాలయంలో హెడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వెలగపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 'తెలుగు భాషాదినోత్సవం' ఘనంగా జరిగింది. మండల అభివృద్ధి అధికారి సిహెచ్ శ్రీనివాసులు, మండల విద్యాశాఖాధికారి డి. సాయిప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీనివాసులు మాట్లాడుతూ.. గ్రాంధిక భాష వద్దు వ్యవహారిక భాష ముద్దు అని తెలుగు భాషను అందరికి అర్థమయ్యేలా కృషి చేసిన మహనీయుడు శ్రీ గిడిగు రామ్మూర్తి పంతులుగారని కొనియాడారు. అనంతరం ఎంఈఓ డి.సాయి ప్రసాద్ మాట్లాడుతూ.. 1863 ఆగస్టు 29న గిడుగు రామ్మూర్తి పంతులు జన్మించినారు. వారు ఉపాధ్యాయనిగా గిరిజనులైన సవరలు, లిపి లేని కారణంగా చదువుటకు, రాయుటకు వారు పడుతున్న ఇబ్బందులను గమనించి, ఆయన స్వయంగా వారి భాష నేర్చుకుని వారి భాషకు లిపి, వ్యాకరణం, నిఘంటువును వ్రాసి ఆనాటి బ్రిటిష్ వారిచే 1913లో "రావు సాహెబ్, 1934లో "ఖైజర్ హింద్ బిరుదులతో సత్కరించబడ్డారని వారి గురించి చెప్పడం జరిగింది. తెలుగును అందరికి అర్ధమయ్యేలా చేసి, తెలుగు భాషలో ఎంతో మంది కవులు, రచియుతలు, కళాకారులు అభివృద్ధి చెందుటకు శ్రీ గిడుగు రామ్మూర్తి పంతులుగారు దోహదపడ్డారని హెడ్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకుడు మనోహర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ ఎం.వివేక్, సిఆర్ఎం టి.సుధాకర్, కార్యాలయ సిబ్బంది రెవెన్యూ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ఎస్ఐకి వినతి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలో ట్రాఫిక్ వ్యవస్థను బాగు చేయాలని ముత్తుకూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డికి అధికార పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు. గురువారం నూతన ఎస్ఐను స్థానిక పోలీస్ స్టేషన్ నందు పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున్ యాదవ్, పార్టీ న్యాయవిభాగం నిపుణులు షేక్ అబ్దుల్ షఫీ ఉల్లా, పట్టణ అధ్యక్షులు బోలిగర్ల శ్రీనివాస్ యాదవ్, తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు శంకర్, కొన్ని గ్రామాల కార్యకర్తలు ఎస్ఐను కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. ఈ నేపథ్యంలో కొన్ని ప్రధానాంశాలను పార్టీ జనరల్ సెక్రటరీ నీలం ఎస్ఐ దృష్టికి తీసుకొచ్చారు. గత ఐదేళ్ల పాలనలో లా అండ్ ఆర్డర్ గాడి తప్పిందని సరి చేయాలన్నారు. అదేవిధంగా కొన్ని అరాచక శక్తులు ఉన్నాయని వాటిని కూడా అణిచివేసి శాంతి భద్రతలను కాపాడాలన్నారు. ఈ విషయంలో తమ సహకారం సంపూర్ణంగా ఉంటుందని మండల పార్టీ జనరల్ సెక్రటరీ హామీ ఇచ్చారు. అందరి సహకారంతో బాధ్యతలు నిర్వర్తిస్తామని ఎస్సై పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుభాషకు గిడుగు సేవలు మరువలేనివి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** తెలుగు వ్యవహారిక భాషకు గిడుగు వెంకట రామ్మూర్తి కృషి చేశారని తహసీల్దార్ హేమత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జలదంకి తహసీల్దారు కార్యాలయంలో గిడుగు వెంకట రామ్మూర్తి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రాంధిక భాషలో ఉన్న తెలుగును ప్రజలకు వాడుక భాషలోకి తీసుకొని సులభతరం చేసిన బహుభాష శాస్త్రవేత్త గిడుగు అని కొనియాడారు. చరిత్ర కారుడు, ఎవరికి భాష పితామహుడు ఆయన గిడుగు వెంకట రామ్మూర్తి అని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ భరత్, ఆర్ఐ శ్రీనివాసులు, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీ ఇడుపులపాయలో సీటు పొందిన లుంబుని విద్యార్థి మనోహర్



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** 2023-2024 విద్యాసంవత్సరంకి గానూ ట్రిపుల్ ఐటీ ఇడుపులపాయలో చేజర్ల మండలంకి చెందిన ఓ ప్రైవేటు పాఠశాల అయిన లుంబిని విద్యాలయ విద్యార్థి ఎ.పృథ్వీ మనోహర్ సీటు సాధించడం జరిగింది. సీటు సాధించిన ఆ విద్యార్థికి పలువురు అభినందనలు తెలియజేశారు. లుంబిని విద్యాలయ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మనోహర్‌ను గురువారం అభినందించారు. మంచి ర్యాంకులు సాధించే దిశగా అడుగులు ముందుకు వేస్తున్న లుంబిని విద్యాలయంను మండల ప్రజలు అందరూ ప్రశంసింస్తున్నారు.

## ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడమే లక్ష్యం

**ముత్తుకూరు సబ్ ఇన్స్‌ఫెక్టర్ విశ్వనాథ్ రెడ్డి**



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, అసాంఘిక కార్యకలాపాలను అణచివేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడమే తన ప్రధాన లక్ష్యమని ముత్తుకూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్‌ఫెక్టర్ విశ్వనాథ్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టారు. ఉదయాన్నే స్టేషన్ కు వచ్చిన ఆయనకు పోలీస్ శాఖ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. శుభ ముహూర్తాన ఎస్సైగా సంతకం చేశారు. అనంతరం ఎస్ఐ మీడియాతో మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ నిస్వార్ధంగా పనిచేస్తామన్నారు. శాంతి భద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఎస్ఐ తెలిపారు.

## త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయండి

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏ.ఎస్.పేట మండలంలో మంజూరు కాబడిన గృహ నిర్మాణదారులు త్వరగా తమ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ఎంపీడీఓ సి.శ్రీనివాసులు తెలిపారు. గురువారం అనుమసముద్రం సచివాలయంలో ఏర్పాటు చేసిన లబ్ధి దారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్లాబు స్థాయిలో వున్న ఇళ్లను సెప్టెంబర్ నెల 15వ తేదీ లోగా పూర్తిగా తమ ఇళ్ల నిర్మాణములను పూర్తి చేయాలని ఆయన కోరారు. అలాగే బేస్ మెంట్ స్థాయిలో వున్న లబ్దిదారులు శ్లాబు స్థాయికి ఇళ్ల నిర్మాణలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ఎం.వివేక్, పంచాయతీ కార్యదర్శి పి.భరత్ సచివాలయం సిబ్బంది లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# వీఎస్‌యూలో జాతీయ క్రీడా దినోత్సవం




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ప్రాంగణంలో క్రీడా దినోత్సవం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి విశ్వవిద్యాలయ ఉపకుల పతి ఆచార్య ఎస్.విజయభాస్కర రావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం ఉపకులపతి మాట్లాడుతూ.. 1905 ఆగస్టు 29న ధ్యాన్‌చంద్ జన్మించారని హాకీ ఆటలు మెరుపువేగంతో గోల్స్ చేయగల మాంత్రికుడిగా ఆయన క్రీడా చరిత్రలో సుస్థిర స్థానం సాధించారు. మైదానంలో పాదరసంలా కదిలిపోతూ బంతిని పూర్తిగా తన నియంత్రణలో ఉంచుకోవడంలో ఆయనకు ఎవరూ సాటిరారని తెలిపారు. 1928 ఆమ్‌స్టర్‌డామ్, 1932 లాస్ ఏంజిలెస్, 1936 బెర్లిన్ ఒలింపిక్ గేమ్స్‌లో భారత్‌కు బంగారు పతకాలు అందించిన ఘనత మేజర్ ధ్యాన్‌చంద్‌కే దక్కింది. ధ్యాన్‌చంద్ నేతృత్వంలో భారత పురుషుల హాకీ జట్టు మూడు సార్లు ప్రతిష్టాత్మక ఒలింపిక్స్ పతకాలు గెలిచారు. స్పోర్ట్స్ డే సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు విశ్వవిద్యాలయ ఉపకులపతి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ విజయ, స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఎం.హనుమారెడ్డి, ఫిజికల్ ఎడ్యు కేషన్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు ఇతర అధ్యాపకలు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వీఎస్‌యూలో తెలుగు భాష వైభవం ముగింపు రోజు




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం, తిక్కనసాహితీ పీఠం తెలుగు శాఖ వారు గిడుగు వెంకట రామమూర్తి పంతులు 161వ జన్మదిన సందర్భంగా నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవ కార్యక్రమంలో 'తెలుగు భాష వైభవం' అనే రెండు రోజుల జాతీయ సదస్సులో ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఉపకులపతి గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటానికి పూలమాల అలంకరించిన పిదప మాట్లాడుతూ.. తెలుగు వారి సంస్కృతి, ప్రాచీన సాహిత్య విశిష్టత, పుస్తక పఠనం ఆవశ్యకత గురించి తెలిపారు. తెలుగు భాష. కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలియజేశారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత గిడుగు వారు వ్యావహారిక భాషా సేవను కొనియాడుతూ, మాతృ భాషలో మన భావ ప్రకటన స్వేచ్ఛగా చేయగలిగినపుడే ఇతర భాషలు సులభంగా నేర్చుకో గలం అన్నారు. ఈ కార్యక్రమంలో గిడుగు రామ మూర్తి జీవిత విశేషాలు, రచనలు అనే అంశంపై డాక్టర్ కరి మద్దెల నరసింహారెడ్డి ప్రసంగిస్తూ ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. డాక్టర్ గంగిసెట్టి శివకుమార్ గిడుగు వారి వ్యావహారిక భాషా సేవ గురించి వివరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్ విజయ తెలుగు శాఖ అధిపతి డాక్టర్ ఎం.త్యాగరాజు విశ్వవిద్యాలయ ఆచార్యులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని వినతి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సీపీఐ నాయకులు ఆర్టీసీ డీఎంకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నెల్లూరు నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్టాండ్‌లో ఎన్నో సమస్యలు ఉన్నాయి. పారిశుద్ధ్యం లోపం అదేవిధంగా పబ్లిక్ టాయిలెట్స్ అయితే మరి దుర్గంధంతో ప్రజల అటువైపు తిరగలేని పరిస్థితి ఓపెన్ ప్లేస్‌లో ఈ టాయిలెట్స్ ఉన్నాయి. వర్షం పడితే ఆ టాయిలెట్స్‌లో ఉన్న మురికి నీరు మొత్తం రోడ్డులోకి వచ్చి వాసన భరించలేక ప్రజలు నడవలేక నానా ఇబ్బంది పడుతున్నారు. అదేవిధంగా అతి ముఖ్యమైనది ప్రయాణికులు బస్సు కోసం ఉన్నచోట బస్సులు తిరిగే చోట ఒక్క సీసీ కెమెరా కూడా లేదు దొంగతనాలు జరిగిన చిన్నపిల్లల్ని ఎత్తుకెళ్లిన దిక్కులేని పరిస్థితి చాలా బాధాకరమైన విషయం ఇంత పెద్ద ఆర్టీసీ బస్టాండ్‌లో సీసీ కెమెరాల పర్యవేక్షణ లేకపోవడం ఏదైనా పెద్దఅనార్థం జరిగిన తర్వాత వెతుక్కోవడం కంటే ముందుగానే ఆర్టీసీ బస్టాండ్ వెలుపల భాగంలో సీసీ కెమెరాలు పర్యవేక్షణ ఉండాలి దీనిపైన అధికారులు వెంటనే స్పందించి ముఖ్యంగా ఆర్‌ఎం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షానవాజ్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్, సిపిఐ నాయకులు షబ్బీర్, షాకీర్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతిఒక్కరికి టీకా వేయాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** అర్హులైన ప్రతిఒక్కరికి అడల్డ్ బీసీజీ టీకా వేయాలని గండిపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆరోగ్య బోధకుడు వెంకట సుబ్బయ్య పేర్కొన్నారు. గురువారం మండంలోని మాసాయిపేట, గంగిరెడ్డిపల్లి, ఉదయగిరి పట్టణాల్లో జరుగుతున్న టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. 60 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరు ఈ బీసీజీ టీకాను తప్పనిసరిగా వేయించుకో వాలన్నారు. క్షయవ్యాధిగ్రస్తులతో సంబంధాలున్న వారందరికీ టీకాలు వేయాలన్నారు. ఈ టీకా వేసుకొన్న వారికి ఏలాంటి దుష్ప్రరిణామాలు సంభవించవన్నారు. అనంతరం సంబంధిత రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో క్షయవ్యాధి ఆరోగ్య పర్యవేక్షకులు భోగ్యం వెంకటేశ్వర్లు, ఆరోగ్య కార్యకరలు శ్రీనివాసులు, నూర్జహాన్, సుప్రజ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ పేట ఎస్ఐను కలిసిన టీడీపీ నేతలు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఎ.సైదులును గురువారం ఏఎస్పేట మండలంలోని తెలుగుదేశం పార్టీ నేతలు, జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సైదులును మండలంలోని టీడీపీ సీనియర్ నాయకులు నంది వివేకానంద రెడ్డి పెద్దబీపురం సర్పంచ్ అల్లంపాటి మాధవరెడ్డి అనుమసముద్రం టీడీపీ నాయకులు పులిమి సుధాకర్ రెడ్డి ఏఎస్పేట నాయకులు షేక్ జిలాని భాష డాక్టర్ షేక్ ఖాజామియా వాకిచర్ల బాబు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. అలాగే జనసేన పార్టీ మండల కన్వీనర్ సయ్యద్ అక్బర్ బాషా ఆధ్వర్యంలో ఎస్ఐ సైదులును కలసి శాలువా కప్పి సత్కరించారు. అలాగే మండలంలోని పలువురు వివిధ పార్టీల నాయకులు ఆర్యవైశ్య సంఘ నాయకులు ఎస్ఐను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.

## ఉర్దూ ప్రాథమిక పాఠశాల తనిఖీ



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసారు. విద్యార్థుల సామర్థ్యాలు, విద్యార్థుల వర్క్ బుక్స్, సిలబస్, పాఠశాల రికార్డులను పరిశీలిచారు. ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ కాలనుగుణంగా మారుతున్న సాంకేతిక విద్య ను అలవాటు చేసుకొని ఎప్పటికప్పుడు అప్డేట్‌గా ఉండాలని, ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థికి విలువలతో కూడిన విద్యను అందించాలని, ప్రతి విద్యార్థి తమ తరగతి యొక్క స్థాయిని కలిగివుండాలని, అలాగే పాఠశాలలో విద్యార్థుల ఎన్రోల్మెంట్‌ను పెంచాలని సూచించారు. పాఠశాలలో ఇస్తున్న రాగి జావ రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇందు వెంట ప్రధానోపాధ్యాయులు ఎస్‌డి అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.

## శ్రీ విజేత స్కూల్‌లో తెలుగు భాష దినోత్సవం వేడుకలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని శ్రీ విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో .తెలుగు భాషా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గంగవరపు కామాక్షి మరియు తెలుగు అధ్యాపకురాలైనటువంటి సుష్మిత మాట్లాడుతూ.. తెలుగు అనే పదం లోనే ఎంతో మాధుర్యం ఉంది. కదా తేనెలొలుకు భాష మనతెలుగు భాష. అమ్మతనం నిండిన కమ్మనైన భాష మన తెలుగు భాష అని గిడుగు రామమూర్తి గురించి గ్రాంధిక భాష నుండి తెలుగు భాషలోకి అనువదించారని పిల్లలకు తెలియజేశారు. అధ్యాపకుడు అయినటువంటి మాల్యాద్రి గిడుగు రామమూర్తి తెలుగు కవి, స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త అని తెలియజేశారు. తెలుగు భాష గొప్పతనం గురించి పిల్లలు ఉపన్యాసాలు ఇచ్చారు. తరువాత పిల్లలకు బహుమతి ప్రధానం చేశారు. అదేవిధంగా సుష్మితకి ఉపాధ్యాయ బృందం చేత సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

# ముంగల దొరువు హెచ్‌ఎంపై వచ్చిన ఆరోపణలు అవాస్తవం

▶ విద్యా కమిటీ వైస్ చైర్మన్ పెళ్లకూరు సుధాకర్ వెల్లడి



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ముంగల దొరువు హెచ్‌ఎంపై కొందరు చేసిన ఆరోపణలు అవాస్తవమని పాఠశాల విద్యా కమిటీ వైస్ చైర్మన్ పేర్కొన్నారు. గురువారం మీడియాతో వారు మాట్లాడారు. తమ పెద్ద కుమారుడు నాగచైతన్య గత సంవత్సరం ఇదే పాఠశాలలో చదివారని ప్రస్తుతం రెండవ అబ్బాయి ఐదో తరగతిలో ఉన్నాడని హెచ్‌ఎం పిల్లలతో స్నేహపూర్వకంగా ఉంటారని తెలిపారు. హెచ్‌ఎం పై వచ్చిన ఆరోపణలు కొందరు కావాలని తమ పిల్లల చేత ఎంఈఓకు ఫిర్యాదు చేశారని చెప్పారు. మండల విద్యాశాఖ అధికారులు స్వయంగా పాఠశాలలో గ్రామస్తులు విద్యార్థులు అందరి అభిప్రాయం తీసుకుని సమగ్ర విచారణ జరిపితే వాస్తవాలు తెలుస్తాయని తెలిపారు. బాధ్యతగా నిజాయితీగా పని చేస్తున్న హెచ్‌ఎంపై అనవసర ఆరోపణలు చేయడం సభ్యత కాదని పేర్కొన్నారు.

# అగ్ని ప్రమాదంలో రెండు లక్షలు ఆస్తి నష్టం



▶ బాధితురాలు పోలమ్మకు
సర్పంచ్ హారిక రెడ్డి పరామర్శ

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పోలంరాజు గుంట గ్రామంలో గురువారం జరిగిన అగ్ని ప్రమాదం జరిగింది. ఈ నేపథ్యంలో పూరి గుడిసెలో నివాసం ఉంటున్న వెంపులూరు పోలమ్మకు చెందిన ఇల్లు అగ్నికి ఆహుతి అయ్యింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం జరిగిందని బాధితురాలు తెలియ జేసింది. సామగ్రితోపాటు బంగారు ఆభరణాలు కూడా మంటల్లో కాలిపోయి బూడిదయింది. బాధితురాలు భర్తను కోల్పోయి ఉపాధి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉన్నారు. ఈ ప్రమాదం జరగడం వల్ల కట్టుబట్టలతో వీధిన పడింది. అగ్ని ప్రమాద బాధితురాలు వెంపులూరు కన్నీళ్లు పెట్టుకున్నారు. స్థానిక సర్పంచ్ దువ్వూరు హారిక రెడ్డి, ప్రతిపక్ష పార్టీ నాయకులు దువ్వూరు కోదండరామిరెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితురాలను పరామర్శించారు. రెవెన్యూ శాఖ అధికారులు అగ్ని ప్రమాదంపై విచారణ చేసి వివరాలు నమోదు చేశారు. ప్రభుత్వం ఆదుకోవాలని వెంపులూరు విజ్ఞప్తి చేశారు.

# బెంగళూరు సమీపంలో ముగ్గురు దుర్మరణం

▶ మృతులు జిల్లాలోని మర్రిపాడు వాసులు
▶ శోకసంద్రంలో చుంచులూరు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** స్వగ్రామానికి వివాహ వేడుకలకు వస్తున్న తరుణంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురిని మృత్యువు కబళించింది. ఎంతో ఆనందంతో కుటుంబ సభ్యులతో కలిసి వివాహ వేడుకలకు హాజరై తోటి బంధుమిత్రులతో ఆనందంగా గడుపుదామని కారులో బయలుదేరినప్పటికీ వారి ఆనందం ఎంతోసేపు ఉండలేదు. ఎదురుగా వస్తున్న టెంపో ఢీకొట్టడంతో తండ్రి కొడుకులతోపాటు భార్య కూడా దుర్మరణం చెందక తప్పలేదు. ఈ సంఘటన బుధవారం రాత్రి బెంగళూరు సమీపంలోని చింతామణి వద్ద చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని మర్రిపాడు మండలం చుంచులూరు గ్రామం ఎస్సీ కాలనికి చెందిన బోటిక శ్రీనివాసులు (50), అతని భార్య పుష్ప (45), కొడుకు శ్రీకాంత్ (26)తో కలిసి కారులో బెంగుళూరు నుండి చుంచులూరు గ్రామానికి వివాహ నిమిత్తం వస్తుండగా చింతామణి సమీపంలోని జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఒక్కసారిగా ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు దుర్మరణం చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వారి కుటుంబ సభ్యుల కన్నీళ్లు ఆర్తనాదాలకు అంతులేకుండా పోయింది. ఒక విధంగా చెప్పాలంటే శోకసంద్రంలో ఆ కాలనీ మునిగిపోయింది.






# పుట్టగొడుగుల్లా.. అనుమతులు లేని లేఅవుట్‌లు

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కప్పరాలు తిప్ప జాతీయ రహదారి ఆనుకొని ఇటీవల నూతనంగా ఏర్పాటుచేసిన లే అవుట్‌కు ఎటువంటి అనుమతులు లేవని ప్రభుత్వం ఈ లేఅవుట్‌ను అనధికార లేఅవుట్‌గా గుర్తించినట్లు బోగోలు పంచాయతీ కార్యదర్శి ప్రకటనలో తెలిపారు. బోగోలు పంచాయతీ సర్వే నెంబర్ 4/1-1,572-1లోని ప్లాట్‌లను అమ్మినను కొనినను చట్టరీత్య చర్యలు తప్పవని అత్రిక మించిన ఎడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు లేవట్ వద్ద హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. మండలంలో ఎటువంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా లేఅవుట్‌లను వేశారని ఇలాంటి లేఔట్‌లలో ప్రజలు కొనుగోలులు అమ్మకాలు చేయవద్దని అట్లా చేసిన ఎడల ప్రజలు నష్టపోతారని తెలిపారు.

## తెలుగుభాషకు గిడుగు సేవలు మరువలేనివి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** తెలుగు వ్యవహారిక భాషకు గిడుగు వెంకట రామ్మూర్తి కృషి చేశారని తహసీల్దారు ఎం.సుభద్ర పేర్కొన్నారు. గురువారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో గిడుగు వెంకటరామ్మూర్తి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రాంధిక భాషలో ఉన్న తెలుగును ప్రజలకు వాడుక భాషలోకి తీసుకొని సులభతరం చేసిన బహుభాష శాస్త్రవేత్త గిడుగు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సందానీ, సర్వేయరు రవి, వీఆర్వోలు పాల్గొన్నారు.

## విద్యార్థుల సామర్థ్యాలను పెంచాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల పఠన, అభ్యసన సామర్థ్యాల పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో-2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని సర్వరాబాధు ప్రాథమి క పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల యొక్క ప్రగతిని పరిశీలించారు. అనంతరం శుభిన్ భోజన్ కార్యక్రమంలో భాగంగా దారపనేని కేశవనారాయణ కుమారుడు చంద్రవవనేష్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు మాంసాహార భోజనం, పండ్లు, మిఠాయిలు అందజేయడంతో ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జి.శ్రీనివాసులు, ఉపాధ్యాయుడు ముజఫర్‌అలీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 31వ తేదీన సామాజిక పింఛన్లు పంపిణీ

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు ఈనెల 31వ తేదీనే ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తామని మండల ప్రజా పరిషత్ అధికారులు గురువారం తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. సెప్టెంబర్ ఒకటో తేదీన సెలవు కావడంవల్ల రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల చివరన పింఛన్లు పంపిణీ చేయాలని ఉత్తర్వులు ఇచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. రెండో తేదీన కూడా పింఛన్లు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.

## కృష్ణాపురంలో ఆర్డీవో స్థల పరిశీలన

▶ మంత్రి ఆనం పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు




**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఒకటవ తేదీ మర్రిపాడు మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి ఆనం మండల పరిధిలోని కృష్ణాపురంలోని ప్రభుత్వ వైద్యశాలకు శంకుస్థాపన చేయనున్న తరుణంలో గురువారం ఆత్మకూరు ఆర్డీవో మధులత స్థల పరిశీలన చేశారు. మర్రిపాడు తహసీల్దార్ స్వప్నతో కలిసి శంకుస్థాపన చేసేటటువంటి స్థలాన్ని పరిశీలించారు. ఈ వైద్యశాలకు మూడు కోట్ల పైగా హెచ్చించునున్నట్లు ఆమె తెలిపారు. ఈ స్థలం పక్కనే వివాదాస్పద ముస్లిమ్స్ స్మశాన వాటిక ఉందని చెప్పడంతో అందుకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. తప్పకుండా కొలతలు వేసి న్యాయం చేసే దిశగా కృషి చేస్తామని గ్రామస్తులకు తెలిపారు.

# శ్రీశైల మల్లన్న స్వర్ణ రథోత్సవంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** శ్రీశైల మహక్షేత్రం ఓం నమశ్శివాయ నామస్మరణతో మార్మోగింది. అడుగడుగునా భక్త జన సందోహం మధ్య శ్రీ భ్రమరంబ, మల్లికార్జున స్వామి వార్ల స్వర్ణ రథోత్సవం కన్నుల పండుగగా సాగింది. గురువారం ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకొని స్వర్ణ రథోత్సవ దాతలు కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఆలయ అధికారుల ఆధ్వర్యంలో శ్రీశైల మల్లన్న స్వర్ణ రథోత్సవ కార్యక్రమం ఉదయం జరిగింది. భక్తుల కోలాటాల మధ్య, హర్షద్వానాల మధ్య స్వర్ణ రథంపై స్వామివారు ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ప్రశాంతి రెడ్డి తనయులు అర్జున్‌రెడ్డి, కుటుంబ సభ్యులు హనీష్, ముంగమూరు చైతన్య, ఆలయ అధికారులు పెద్దిరాజు, ఆలయ అర్చకులు, సిబ్బంది, టీడీపీ నేతలు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, బెజవాడ వంశీ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.







# అంగన్వాడీ కేంద్రాలను ఆరోగ్య నిలయాలుగా తీర్చిదిద్దండి

**రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం**



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** గొలగమూడి అంగన్వాడీ కేంద్రాలను ఆరోగ్య నిలయాలుగా తీర్చిదిద్దేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో కలసి కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఏపీ ఎస్సీపిసీఆర్) సభ్యులు గొండు సీతారాం అన్నారు. వెంకటాచలం మండలం గొలగమూడిలోని మెయిన్ అంగన్వాడీ కేంద్రాన్ని గురువారం అధికారులతో కలిసి ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. కేంద్రంలో పిల్లలకు, గర్భిణీ, బాలింతలకు అందుతున్న పౌష్టికాహారం సరఫరాపై లబ్ధిదారులతో మాట్లాడారు. నిత్యం కేంద్రాలను తనిఖీలు చేస్తూ పిల్లలకు, లబ్ధి దారులకు పౌష్టికాహార లోపం లేకుండా చూడాల్సిన గురుతర బాధ్యత తీసుకోవాలని సూచించారు. అనంతరం స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. బియ్యం, కోడి గుడ్లు, కందిపప్పు, బాలామృతంతోపాటు ఇతర పదార్థాల నాణ్యత ప్రమాణాలు, కాలవ్యవధి తేదీలను ఖచ్చితంగా గమనిస్తూ సిబ్బంది జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. రాష్ట్రంలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఈ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి నిలపడంతో పాటు పారదర్శక విధానంతో పనిచేసేలా ఉన్నతాధికారులకు ఆదేశాలు, సూచనలు, సలహాలు అందజేస్తూ వస్తున్నట్టు తెలిపారు. వెంకటాచలం ఐసిడిఎస్ చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వి.విజయలక్ష్మి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సూచనలు పరిగణనలోకి తీసుకుంటూ అంగన్వాడీ కేంద్రాలను ప్రగతి పథంలో నడిపేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని అన్నారు. ఈ పర్యటనలో అంగన్వాడీ సూపర్వైజర్ బి.పద్మజ, సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీ ఎం.మస్తాన్బాబు, గీత, తదితర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తేనెలొలుకు తియ్యని భాష తెలుగు..



**శ్రీ గాయత్రి విద్యామందిర్‌లో తెలుగుభాష దినోత్సవ వేడుకలు**

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని శ్రీ గాయత్రి విద్యామందిర్‌లో గురువారం వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగుభాష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు తెలుగు భాష ప్రాముఖ్యత గురించి ఉపన్యసించారు. అనంతరం కరస్పాండెంట్ చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. తెలుగు భాష అమ్మ భాష లాంటిదన్నారు. తేనెలొలుకు తియ్యని భాష తెలుగు అన్నారు. తెలుగు భాషలో వున్న వైవిధ్యం, మమకారం, నుడికారం, గమ్మత్తులు, చమత్కారాలు మరే భాషలో లేవన్నారు. మన ఛందస్సు తెలుగు భాషకు తేజస్సును, తెలుగు మాటకు ఉషస్సును తెస్తోందన్నారు. స్త్రీకు అలంకారం అందం, చందం.. అలాగే భాషకు అలంకారం అర్థం, శబ్దం, స్పష్టత అని అన్నారు.. వీటన్నిటి కలబోతే తెలుగు అన్నారు. తెలుగు భాష కీర్తి గురించి ఒక్క మాటలో చెప్పాలంటే తెలుగు కీర్తి ముందు హిమాలయాల ఎత్తు కూడా తక్కువేనన్నారు. అనంతరం తెలుగు భాష పై నిర్వహించిన వ్యాస రచన, వక్తృత్వం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కవుల వేషధారణలో పలువురు చిన్నారులు అలరించారు. సాంప్రదాయమైన నృత్యాలు, పాటలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రబాబు, ఏడుకొండలు, తెలుగు ఉపాధ్యాయులు బాబు, ప్రసన్న, కామాక్షి, శ్రీనివాసులు, వెంకటరమణ, జెస్సీ, విజయలక్ష్మి, లత తదితరులు పాల్గొన్నారు.


సూర్య www.suryaa.com



రిపోర్టర్స్ కావలెను

తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, మనుబోలు, కొడవలూరు, కోవూరు, రాపూరు, ఇందుకూరుపేటలలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1, LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు. సెల్: 9000 118811


# ఘనంగా తెలుగు భాష, క్రీడ దినోత్సవాలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని రాధాకృష్ణ ప్రభుత్వ ఉన్నత పాఠశాల చాకలకొండ నందు గురువారం తెలుగు భాష, క్రీడా దినోత్సవాలు ప్రధానోపాధ్యాయులు పోలుబోయిన రమేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా గిడుగు రామ్మూర్తి, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు ఘనంగా నివాళులు అర్పించారు. గిడుగు రామ్మూర్తి పంతులు జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ తెలుగు భాషా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని తెలుగు ఉపాధ్యాయినులు ఏ.సుభాషిని, షేక్ షమీల బేగం చక్కగా వివరించారు. తెలుగు భాషకు గిడుగు రామ్మూర్తి చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా క్రీడా దినోత్స వమును మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని జరుపుకోవడం జరుగుతుందని అదేవిధంగా క్రీడలపరంగా భారతదేశా నికి ధ్యాన్‌చందు చేసిన సేవలను వ్యాయామ ఉపాధ్యాయులు వెలుగోటి కృష్ణ వివరించారు. తదుపరి విద్యార్థినీ విద్యార్థులు వివిధ వేషధారణలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు పోలుబోయిన రమేష్, ఉపాధ్యాయినులు ఏ.సుభాషిని, పి.సీతామహాలక్ష్మి, షేక్ షమీల బేగం, శ్రీరాములు సార్, వ్యాయామ ఉపాధ్యాయులు వెలుగోటి కృష్ణ, జూనియర్ అసిస్టెంట్ సుర రామిరెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక మేకపాటి గౌతంరెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో గురువారం ఇన్‌చార్జ్ అసోసియేట్ డీన్ డాక్టర్ కేఎస్ఆర్ పాల్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రముఖ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ 119వ జయంతీ సందర్భంగా క్రీడా దినోత్సవాన్ని, పురస్కరించుకొని కళాశాలలో విద్యార్థులకు గత నాలుగు రోజులుగా వాలీబాల్, టెన్నీస్బాల్, చెస్, బాస్కెట్బాల్ తదితర ఆటల పోటీలు నిర్వహించామన్నారు. ఆ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ రమేష్, పీడీ రమణ, ప్రొఫెసర్లు సునీత, కిషన్ తేజ, అశోక్, మాధవి, శోభ, సూర్య తదితరులు పాల్గొన్నారు.

